క్లుప్తంగా

వైభవంగా వార కల్యాణం



చిల్పూరు: బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో శనివారం అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యుల వేద మంత్రాల నడుమ స్వామివారి వార కల్యాణం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓ భాగం లక్ష్మీప్రసన్న, చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ధర్మకర్తలు గణగోని రమేష్, గోలి రాజశేఖర్, చల్లా వెంకటరమణాదేవి, తాళ్లపల్లి బుచ్చయ్య, రత్నాకర్‌రెడ్డి, వీరన్న, లక్ష్మి, మల్లికార్జున్, హరిశంకర్, కృష్ణ, వసంత పాల్గొన్నారు. కాగా, భక్తులకు హైదరాబాద్‌కు చెందిన సంతోష్‌రెడ్డి –సంధ్యారాణి, ఆర్యాన్‌రెడ్డి, హారిక దంపతులు అన్నప్రసాద వితరణ చేశారు.

అర్చక, ఉద్యోగులకు పెన్షన్, హెల్త్ కార్డులు ఇవ్వాలి



పాలకుర్తి టౌన్: రాష్ట్రంలోని దేవాలయాల్లోని అర్చక, ఉద్యోగులకు పెన్షన్, హెల్త్‌కార్డులు ఇవ్వాలని దేవాదాయశాఖ కమిషనర్ శైలజా రామయ్యర్‌ను తెలంగాణ రాష్ట్ర అర్చక, ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డీవీఆర్ శర్మ కోరారు. శనివారం దేవాదాయశాఖ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్‌ను ఆయన కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అర్చక, ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

సంతాపం

చిల్పూరు: మండలంలోని పల్లగుట్ట గ్రామానికి చెందిన విశ్రాంత పీఈటీ కొంతం కిష్టయ్య శనివారం గుండె పోటుతో మృతి చెందాడు. కాగా, ఆయన మృతి పట్ల బీఆర్‌ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రాజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు తదితరులు ప్రగాఢ సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో డాక్టర్ చిర్ర సుమన్, చిర్ర నాగరాజు, జీడి ఆనందం, కేసోజు నిరంజన్, బాసెట్టి హరిప్రసాద్, కొంతం బాబన్న, వెంకట్రాజం, గుర్రం యాదగిరి, డాక్టర్ సుధాకర్, కృష్ణ, రత్నాకర్‌రెడ్డి, శ్యాంకుమార్‌రెడ్డి, అశోక్‌పాల్, శ్రీనులు ఉన్నారు.

వైద్యశిబిరం

లింగాలఘణపురం: మండలంలోని వనపర్తి పీవీఆర్ పాఠశాలలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ కిరణ్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల శుభ్రతను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ వెంకట్‌రెడ్డి, ఏఎన్‌ఎం భాగ్యలక్ష్మి, ఆశ వర్కర్లు నిర్మల, ఉపేంద్ర, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



రఘునాథపల్లి: మండలంలోని బానాజీపేట ఎస్సీ కాలనీకి ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంజూరు చేసిన రూ.10 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను శనివారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, నాయకులు జగదీష్‌చందర్‌రెడ్డి, పగిడిపల్లి కృష్ణ, గొరిగ రవి, ఆకుల కొండయ్య, గొరిగ ఇస్తారి, మొగిలి బిక్షపతి, పుల్ల విక్రంగౌడ్, శ్రీనివాస్, మైసయ్య, దయాకర్, నర్సయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా ఆర్‌యూబీ..

తరచూ గేట్ క్లోజ్

- నిడిగొండ రైల్వే ట్రాక్ వద్ద దుస్థితి
- ఆరురోజుల క్రితం మూసివేత
- ప్రారంభం కాని మరమ్మతు పనులు
- అర్ధంతరంగా నిలిచిన ఆర్‌యూబీ పనులు
- ఇబ్బందుల్లో ప్రజలు



మూసివేసిన నిడిగొండ రైల్వే గేటు



ఆర్‌యూబీ నిడిగొండ వైపు అండర్‌గ్రౌండ్‌లో వర్షపు నీరు



అండర్‌గ్రౌండ్‌లో ఫతేషాపూర్ వైపు కంకర, మట్టి కుప్పలు

రఘునాథపల్లి: నిడిగొండ రైల్వే గేట్ వద్ద ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. మరమ్మతు, ఇతర కారణాల పేరిట తరచూ రోజుల తరబడి గేటు మూసివేస్తుండటంతో ఆ మార్గంలో రాకపోకలు సాగించే వారు అవస్థలు పడుతున్నారు. ఓ వైపు రోడ్ అండర్ బ్రిడ్జి (ఆర్‌యూబీ) నిర్మాణం పూర్తి చేయక, మరో వైపు గేటు మూసి వేశారు. మరమ్మతు పనుల కోసం గేటు క్లోజ్ చేసినట్లు చెప్పినా.. ఇప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడం గమనార్హం. ఫతేషాపూర్, ఇబ్రహీంపూర్, మాదారం, లక్ష్మీతండా తదతర గ్రామాల ప్రజలు జిల్లా కేంద్రంతో పాటు నిడిగొండ, రఘునాథపల్లికి నిత్యం ఏదో పని మీద వెళ్తుంటారు. వివిధ అవసరాల నిమిత్తం హైదరాబాద్, హనుమకొండ వెళ్లాలన్నా.. ఈ మార్గం మీదుగా రాకపోకలు సాగించాల్సిందే. మరమ్మతుల పేరిట ఇటీవల కాలంతో తరచూ గేటు మూసి వేస్తున్నారు. దీంతో ఆరు నుంచి ఎనిమిది కిలోమీటర్లు ఎక్కువ దూరంతో తిరిగి వెళ్లాల్సి వస్తోంది.

ఏడాదిగా మందకొడిగా పనులు..

గేటుతో సంబంధం లేకుండా వాహనాల రాకపోకలు సాగేలా ట్రాక్ వద్ద ఆర్‌యూబీ నిర్మాణం చేపట్టారు. ఏడాది క్రితం పనులు ప్రారంభం కాగా ఇప్పటికీ పూర్తి కాలేదు. భూ సేకరణ వివాదంతో గతంలో కొన్నాళ్లు పనులు నిలిచిపోయాయి. ఫతేషాపూర్ వైపు అండర్ గ్రౌండ్‌లో 32 ఫీట్ల వెడల్పుతో పనులు చేపట్టగా.. నిడిగొండ వైపు కేవలం 20 ఫీట్ల వెడల్పుతోనే పనులు చేపట్టారు. ఇరుకుగా ఉంటే ఇబ్బందులుంటాయని పలు గ్రామాల ప్రజలు ఆందోళన చేశారు. భూ యజమానులు పనులు అడ్డుకోవడంతో అయా గ్రామాల పెద్దలు జోక్యం చేసుకొని భూయజమానులను ఒప్పించారు. సేకరించే భూమికి చదరపు గజానికి రూ.6 వేల చొప్పున దాదాపు మూడు గుంటల భూమిని కొనుగోలు చేసేందుకు అంగీకరించి ఆ మొత్తం చెల్లించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. అగ్రిమెంట్ ప్రకారం 45 రోజుల్లో డబ్బులు చెల్లించాల్సి ఉండగా.. సగం మాత్రమే ఇచ్చి మిగతావి ఇప్పటికీ ఇవ్వలేదు. దీంతో తాజాగా పనులను భూ యజమానులు అడ్డుకున్నారు. డబ్బులు ఇచ్చే వరకు పనులు చేయనిచ్చేది లేదని భీష్మించుకున్నారు. అగ్రిమెంట్ చేసుకున్న పెద్దలు ఫోన్‌చేస్తే లిఫ్ట్ చేయడం లేదని, డబ్బులు ఎప్పుడు ఇస్తారో సమాధానం ఇవ్వడం లేదని భూయజమానులు చెబుతున్నారు. ఈ క్రమంలో ఆర్‌యూబీ పనులు నిలిచిపోయాయి.

ట్రాక్ వద్ద సమస్య ..?

ట్రాక్ వద్ద వర్షాల కారణంగా సమస్య తలెత్తినట్లు రైల్వే విభాగం వర్గాలు చెబుతున్నాయి. గేటు మూసివేసి ఐదు రోజులవుతున్నా,, బ్లాక్ సమస్య ఎక్కడుంతో ఇంకా గుర్తించలేదు. ఎన్ని రోజుల్లో పని పూర్తవుతుందో .. ఎప్పుడు గేటు తెరుస్తారో,, ఇప్పటికీ స్పష్టత లేదు. అండర్ గ్రౌండ్ గుండా వాహనాలు వెళ్లే అవకాశాలు ఉన్నా.. మట్టి, కంకర కుప్పలు, వర్షపు నీరు అడ్డుగా ఉన్నాయి. అండర్‌గ్రౌండ్ గుండా వాహనాలు వెళ్లకుండా భూ యజమానులు అడ్డుకునే అవకాశాలు ఉండటంతో కాంట్రాక్టర్ కంకర, మట్టి కుప్పలు అడ్డుగా ఉంచడంతో రాకపోకలు పూర్తిగా నిలిచి పోయాయి. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి రైల్వే గేటు తెరవడంతో పాటు,ఆర్‌యూబి పనులు వెంటనే పూర్తి చేయాలని అయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ సమస్యపై రైల్వే అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు (ఏడీఎస్) సంతోష్‌ను వివరణ కోరగా ట్రాక్ వద్ద బ్లాక్ దొరకలేదని,, గుర్తించిన అనంతరం ఒకటి రెండు రోజుల్లో మరమ్మతు పూర్తి చేసి గేటు ఓపెన్ చేస్తామని పేర్కొన్నారు.

చరిత్రను వక్రీకరించే పార్టీలకు గుణపాఠం తప్పదు

- మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి



దేవరుప్పుల: షేక్ బందగీ స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న రాజారెడ్డి తదితరులు



జనగామ రూరల్: కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

దేవరుప్పుల/పాలకుర్తిటౌన్/రఘునాథపల్లి/స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ రూరల్/తరిగొప్పుల: భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం కొనసాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించే రాజకీయ పార్టీలకు ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజారెడ్డి హెచ్చరించారు. శనివారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా కామారెడ్డిగూడెంలో షేక్ బందగీ, ధర్మాపురంలో ఠాణు నాయక్, పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి, రఘునాథపల్లి మండలంలోని గబ్బెటలో గంగసాని గోపాల్‌రెడ్డి, సత్యపాల్‌రెడ్డిల స్తూపాలకు ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాటి తెలంగాణ ఉద్యమంలో 4,500 మంది రక్తార్పణంతో ప్రత్యేక రాష్ట్రం సిద్ధిస్తే బీజేపీ మతతత్వ పోరాటంగా మాట్లాడం సిగ్గు చేటన్నారు. అమరులను స్మరించేందుకు ఈనెల 17వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు పాతూరి సుగుణమ్మ, జీడి ఎల్లయ్య, సొప్పరి సోమయ్య, ఆకుల శ్రీనివాస్, చొప్పరి సోమయ్య, కావటి యాదగిరి, ప్రశాంత్, కావటి యాదగిరి, పాతూరి సుగుణమ్మ, ఆకల శ్రీనివాస్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ, తరిగొప్పుల మండలాల్లో సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకుని సీపీఎం నాయకులు పార్టీ జెండాలను ఆవిష్కరించి బహిరంగ సభను జయప్రదం చేయాలని కరపత్రాలను ఆవిష్కరించారు. నాయకులు మునిగెల రమేశ్, జోగు ప్రకాశ్, భూక్య చందునాయక్, చింతల రాజు మాట్లాడారు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ఇలా.. వెళ్లేది ఎలా?



60 ఫీట్ల రోడ్డుపై వరద నీరు నిలువడంతో వెళ్లలేక ఇబ్బంది పడుతున్న ప్రజలు

జనగామ పట్టణం నెహ్రూపార్కు ఏరియా 60 ఫీట్ల రోడ్డు బాగోగులు ఎవరికీ పట్టడం లేదు. హైదరాబాద్ రోడ్డు బైపాస్ వరకు బీటీ రోడ్డు వేస్తామని అభివృద్ధి పనులు మొదలు పెట్టి మధ్యలోనే ఆపేశారు. దీంతో వర్షం కురిస్తే వరద నీటితో నిండిపోయి కాలినడక వెళ్లలేని పరిస్థితి. పట్టణంలోని సగానికి పైగా వార్డుల్లో ఎవరైనా మృతి చెందితే ఈ రూట్‌లో ఉన్న వైకుంఠధామంలోనే అంత్యక్రియలను నిర్వహిస్తున్నారు. రోడ్డుపై భారీగా వరద నీరు నిలిచి ఉండంతో అంత్యక్రియలకు వెళ్లే సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి రోడ్డును బాగు చేయించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

– జనగామ

గ్రామంలోనుంచి భారీ వాహనాలు రావొద్దు



ధర్నా చేస్తున్న గ్రామస్తులు

జనగామ రూరల్: గానుగుపహాడ్ గ్రామంలోనుంచి భారీ వాహనాలు రావొద్దని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు శనివారం గ్రామంలో ధర్నా నిర్వహించారు. గానుగుపహాడ్–చిటకోడూరు బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షుడు యాసారపు కరుణాకర్, దడిగే సందీప్ మాట్లాడుతూ జనగామ నుంచి హుస్నాబాద్ వెళ్లే దారిలో గానుగుపహాడ్ వద్ద తాత్కాలికంగా వేసిన రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొట్టుకుపోవడంతో హుస్నాబాద్ వెళ్లే బస్సులు, లారీలు గ్రామంలో నుంచి వెళ్లడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి గానుగుపహాడ్ వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గ్రామస్తులు కన్నెబోయిన బాలరాజు, కొర్ర కాల్ రాం, రైతులు, యువకులు పాల్గొన్నారు.

రక్తం తీసుకుంటారు.. మందులు ఇవ్వరా?

- వైద్య పరీక్షలను అడ్డుకున్న కార్మికులు



ఉచితంగా మందులు ఇవ్వక పోవడంపై వైద్యులను ప్రశ్నిస్తున్న స్థానికులు

రఘునాథపల్లి: రక్తం తీసుకుని ఉచితంగా మందులు ఇవ్వని వైద్య పరీక్షలు వద్దని మండలంలోని లక్ష్మీతండాకు వచ్చిన వైద్యులను జై భీమ్ కార్మికులు అడ్డుకున్న సంఘటన శనివారం చోటు చేసుకుంది. లేబర్ కార్డు కలిగిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించేందుకు వైద్యులు తండాకు చేరుకోగా ఉచితంగా మందులు ఇవ్వకుండా రక్త పరీక్షలు అవసరం లేదని జై భీమ్ కమిటీ అడ్డుకుంది. దీంతో వైద్యులు వెనుదిరిగారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రాసమల్ల కొమురయ్య మాట్లాడుతూ ఒక్కో కార్మికుడి నుంచి రక్తం తీసుకొని 50 రకాల పరీక్షలు చేస్తామని వెల్ఫేర్ బోర్డు నుంచి రూ.3,500 నుంచి రూ 4,000 తీసుకుంటూ రూ.1,000 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. రక్తం తీసుకుని ఉచితంగా మందులు కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. గ్రామాల్లో రక్త పరీక్షలు ఆపక పోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు. వైద్య పరీక్షలను అడ్డుకున్న వారిలో జై భీమ్ సంఘం నాయకులు బానోత్ మహేందర్, లింగం, ధరవత్ మహేందర్, బానోత్ కాల్‌రాం, బాదావత్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా విద్యుత్ అభివృద్ధి పనులు



విద్యుత్ స్తంభాల పనులు చేస్తున్న సిబ్బంది

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రమైన స్టేషన్‌ఘన్‌పూర్‌లో డీఈ రాంబాబు ఆదేశాల మేరకు విద్యుత్ అధికారులు, సిబ్బంది ముమ్మరంగా విద్యుత్ అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ఈ క్రమంలో శనివారం స్థానిక పాత గాంధీ చౌరస్తా నుంచి శివాజీ చౌక్ వరకు రోడ్డుకు ఇరువైపులా ప్రత్యేకమైన విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయడంతో పాటు ఓవర్ లోడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. రోడ్డుకు అడ్డంగా, రోడ్డు పక్కన ఉన్న పాత విద్యుత్ పోల్‌లను తొలగించి ఘన్‌పూర్ మున్సిపల్ పరిధిలో విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ముమ్మరంగా పనులు చేపడుతున్నారు. ఘన్‌పూర్ సెక్షన్ ఏఈ శంకర్ పర్యవేక్షణలో లైన్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, ఫోర్‌మన్ రాజేందర్, లైన్‌మన్‌లు వాసం శ్రీధర్, ఎండీ.అన్వర్‌పాషా ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బంది పనులు చేపట్టారు. కాగా, విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా పనులు చేపట్టడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎల్‌హెచ్‌పీఎస్ మండల కమిటీ ఎన్నిక



రఘునాథపల్లి: మండలంలోని లంబాడీలు శనివారం మండల కేంద్రంలో సమావేశమై లంబాడ హక్కుల పోరాట సమితి(ఎల్‌హెచ్‌పీఎస్) నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం నాయకుడు భూక్య హుస్సేన్ నాయక్ సమక్షంలో జరిగిన ఎన్నికలో మండల అధ్యక్షుడిగా మండలంలోని సోమయ్యకుంటతండాకు చెందిన భూక్య మాల్యానాయక్, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మీతండాకు చెందిన మాలోత్ నర్సింహ, ఉపాధ్యక్షులుగా బానోత్ మహేందర్, నేతావత్ వీరన్న, కోశాధికారిగా మూడ్ ధర్మ, అధికార ప్రతినిధిగా బదావత్ మోహన్, సోషల్ మీడిగా ఇన్‌చార్జ్‌లుగా మూడ్ తిరుపతి, రాజు, సంతోష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బానోత్ వెంకట్‌నాయక్, సక్రు నాయక్, భూక్య జేతురాం, బన్‌సూర్య, జేత్‌మాల్ నాయకులు కాల్‌రాం, రాందాస్, బిచ్చ, శంకర్, దేవస్వామి, చందర్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం

జఫర్‌గఢ్: మండల ఇన్‌చార్జ్ వ్యవసాయ అధికారిగా చంద్రన్‌కుమార్‌ను నియమిస్తూ జిల్లా వ్యవసాయ అధికారి అంబికాసోని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. కొద్ది నెలలుగా మండల వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న కరుణాకర్‌రెడ్డిని డిప్యూటేషన్‌పై నర్మెట వ్యవసాయ అధికారిగా బదిలీ చేశారు. ఈయన స్థానంలో స్టేషన్ ఘన్‌పూర్ వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న చంద్రన్‌కుమార్‌కు మండల ఇన్‌చార్జ్ వ్యవసాయ అధికారిగా బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వూలో ఆమె పేర్కొన్నారు.

అడ్డుగా ఉన్న వైర్ల తొలగింపు



బచ్చన్నపేట: మండలంలోని బచ్చన్నపేట–చేర్యాల రహదారిపై ఉన్న స్వాగత తోరణానికి అడ్డుగా ఉన్న కరెంటు వైర్లను పక్కకు తొలగించినట్లు సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ రహదారిపై నూతనంగా నిర్మిస్తున్న స్వాగత తోరణానికి అడ్డుగా ఉన్న విద్యుత్ వైర్లను సొంత ఖర్చులతో కాంట్రాక్టర్ మూసిని రాజు సాయంతో పక్కకు తొలగించామన్నారు. దేవస్థాన డైరెక్టర్ నిమ్మ కర్ణాకర్ రెడ్డి, నూకల లక్ష్మికాంత్‌రెడ్డి, మూసిని బానుచందర్ గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ లైన్ సమస్య పరిష్కరిస్తాం

- ట్రాన్స్‌కో ఏఈ శివకుమార్



యాదగిరితో మాట్లాడుతున్న ఏఈ శివకుమార్

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని నమిలిగొండ గ్రామంలో రైతు తాళ్లపెల్లి యాదగిరికి చెందిన విద్యుత్ లైన్ సమస్యపై రీ ఎస్టిమేషన్ వేసి అతడి వ్యవసాయభూమి నుంచి స్తంభాలు వేసి లైన్ వేస్తామని శివునిపల్లి సెక్షన్ ట్రాన్స్‌కో ఏఈ శివకుమార్ అన్నారు. నమిలిగొండలో విద్యుత్‌లైన్ సమస్య నెలకొన్న యాదగిరికి చెందిన వ్యవసాయభూమిని ఏఈ శివకుమార్ శనివారం స్వయంగా పరిశీలించారు. సదరు బాధిత రైతుతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యాదగిరికి చెందిన డైరీఫాం కోసం పక్కనున్న రైతు భూమి నుంచి విద్యుత్‌పోల్‌లు వేసేందుకు అతడు సహకరించడం లేదని, తన భూమిలో వేయవద్దని అడ్డుచెప్పడంతో పనులు ఆపాల్సి వచ్చిందన్నారు. రైతులు సంయమనం పాటించాలని, ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి నేరుగా తీసుకురావాలని, తప్పుడు ఆరోపణలు చేయవద్దని సూచించారు. యాదగిరికి చెందిన భూమి నుంచి పోల్‌లు వేసి లైన్ ఇచ్చేందుకు దరఖాస్తు ఇస్తే రీ ఎస్టిమేషన్‌తో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పనులు చేస్తామని స్పష్టం చేశారు. ఆయన వెంట లైన్‌మన్ లక్‌పతి, కాంట్రాక్టర్ రఘురెడ్డి తదితరులు ఉన్నారు.

మహా ధర్నాను విజయవంతం చేయాలి



జనగామ రూరల్: నినాదాలు చేస్తున్న పింఛన్‌దారులు

జనగామ రూరల్: పింఛన్లు పెంచాలని కోరుతూ దివ్యాంగులు, చేయూత దారులు ఈనెల 15న తహసీల్దార్ కార్యాలయ వద్ద తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కుమార్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని గోపారాజుపల్లి, పెద్దపహాడ్ గ్రామంలో బొట్ల మహేష్ అధ్యక్షతన నిర్వహించిన చేయూత పింఛన్‌దారుల చైతన్య సమావేశంలో ఆయన మాట్లాడారు. దివ్యాంగులకు రూ.6 వేలు ,అన్ని రకాల చేయూత పింఛన్లు రూ.4 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు గడ్డం సోమరాజు లక్ష్మయ్య, కిష్టయ్య, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

నర్మెట: పింఛన్లు పెంచాలని కోరుతూ తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొంపెల్లి అంబేడ్కర్ అన్నారు. గండిరామారంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాసు కనకయ్య, తుప్పుడు కొంరయ్య, బెల్లి కనకయ్య, చెవుల కుమార్, నాగయ్య, రాంచంద్రం, వెంకటయ్య, పర్వతాలు పాల్గొన్నారు.

రైలు ఢీకొని పాడిగేదెల మృత్యువాత

- రూ. 4 లక్షల మేర నష్టం

చిల్పూరు : మండలంలోని నష్కల్ గ్రామ రైల్వే గేట్ సమీపంలో శనివారం సాయంత్రం రైలు ఢీకొనడంతో 4 పాడి గేదెలు మృత్యువాతపడ్డాయి. మరో మూడు తీవ్రంగా గాయపడ్డాయి. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గిరబోయిన ఐలయ్యకు రైల్వే గేట్ సమీపంలోని ట్రాక్ పక్కన వ్యవసాయ భూమి ఉంది. రోజు మాదిరిగానే ఉదయం పాడి గేదెలను మేతకు వదిలాడు. సాయంత్రం సమయంలో మేసుకుంటూ పట్టాలు దాటుతుండగా గూడ్స్ రైలు ఢీకొంది. ఈ క్రమంలో 4 పాడి గేదెలు అక్కడికక్కడే మృత్యువాత పడగా మరో 3 పశువులకు తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటనలో దాదాపు రూ. 4 లక్షల వరకు నష్టం జరిగినట్లు బాధిత రైతు తెలిపాడు

కడుపునొప్పితో యువకుడి ఆత్మహత్య



హమీద్ (ఫైల్)

దేవరుప్పుల : కడుపునొప్పి భరించలేక ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడాడ్డు. ఈ ఘటన శనివారం దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెంలో చోటుచేసుకుంది. ఎస్సై సృజన్‌కుమార్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన మహమ్మద్ హజార్ హమీద్(32) హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ బ్యాంకులో పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో గతేడాది నుంచి కడుపునొప్పితో బాధపడుతున్నాడు. ఎన్ని ఆస్పత్రుల్లో చూపించినా కుదుటపడడం లేదు. ఈ క్రమంలోనే తల్లిదండ్రులను చూసేందుకు స్వగ్రామం వచ్చిన హమీద్ శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. మృతుడి తండ్రి గఫర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

‘రాష్ట్రంలో రైతు వ్యతిరేక పాలన’



నర్మెట: లక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న నాయకులు



కొడకండ్ల: మాట్లాడుతున్న సృజన్



పాలకుర్తి: మాట్లాడుతున్న రామ్మోహన్‌రెడ్డి



జనగామ రూరల్: సమావేశంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

నర్మెట/కొడకండ్ల/చిల్పూరు/పాలకుర్తి/జనగామ రూరల్/బచ్చన్నపేట/దేవరుప్పుల: రాష్ట్రంలో రైతు వ్యతిరేక ప్రభుత్వం పాలన చేస్తోందని, స్థానిక సంస్థల ఎన్నికలను గాలికి వదిలేయడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు దండ్యాల లక్ష్మారెడ్డి, చింత సృజన్, పల్లె కుమార్ ధ్వజమెత్తారు. శనివారం నర్మెట, కొడకండ్ల, దేవరుప్పుల మండల కేంద్రాల్లో ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా సేవపక్షం కార్యశాల సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ పిలుపు మేరకు ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించే సేవా కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే జనగామ పట్టణ కేంద్రం, చిల్పూరు, పాలకుర్తి, బచ్చన్నపేట, దేవరుప్పులలో జరిగిన సేవ పక్షం కార్యశాల కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు రామ్మోహన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి టి. ఉమారాణి, సురేష్‌గౌడ్ పాల్గొని మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో బొమ్మకంటి అనిల్‌గౌడ్, కొంతం శ్రీనివాస్, ధరావత్ రాజు, పులిగిల్ల ఉపేందర్, మారం రవికుమార్, కాశెట్టిపాండు, సద్ది సోమిరెడ్డి, బస్వ భాస్కర్, బంగారు మహేష్, రాపెల్లి చక్రపాణి, దుబ్బ రాజశేఖర్, బాగాల నవీన్ రెడ్డి, నర్సింహచారి, కొత్త సత్తిరెడి తదితరులు పాల్గొన్నారు.

నల్ల మల్లయ్య స్థానిక పోరాటాలు చిరస్మరణీయం



నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

దేవరుప్పుల: భూస్వామ్య, పెత్తందారి వ్యవస్థను రూపుమాపే దిశలో స్థానిక సమస్యల సాధన ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిన నల్ల మల్లయ్య జీవితం చిరస్మరణీయమని సీపీఎం జిల్లా కార్యదర్శి సింగారపు రమేశ్ అన్నారు. అన్నారు. శనివారం మండలంలోని నీర్మాలలో మృతి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు నల్ల మల్లయ్య మృతదేహానికి ఆయనతోపాటు కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నల్ల అండాలు శ్రీరాములు, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు పల్ల సుందర్‌రామిరెడ్డి తదితరులు వేర్వేరుగా పూలమాల వేసి ఘననివాళులర్పించారు. మల్లయ్య అంత్యక్రియల్లో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కళాకారుల ఆటపాటతో అంతిమ వీడ్కోలు పలికారు.